
సాక్షి
పశ్చిమగోదావరి
మంగళవారం । 16 । ఏప్రిల్ । 2024



జగన్నాథ రథచక్రాలు

సీఎం జగన్ మేమంతా సిద్ధం బస్సుయాత్ర మంగళవారం పశ్చిమగోదావరి జిల్లాలోకి ప్రవేశించనుంది. నాలుగు నియోజకవర్గాల మీదుగా యాత్ర సాగనుంది. 8లో ▸



వైఎస్సార్‌సీపీలోకి చేరికలు

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన మెచ్చి ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారు. 8లో ▸



పటిష్ట భద్రత

సీఎం జగన్ మేమంతా సిద్ధం బస్సు యాత్రకు పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. భీమవరంలో జరిగే బహిరంగ సభలో సీఎం జగన్ ప్రసంగిస్తారు. 8లో ▸

న్యూస్‌రీల్

18 నుంచి నామినేషన్ల ప్రక్రియ: కలెక్టర్

భీమవరం (ప్రకాశంచౌక్): సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఈనెల 18 నుంచి ప్రారంభమవుతుందని, ఈ మేరకు ముందస్తు చర్యలు చేపట్టినట్టు కలెక్టర్ సుమిత్‌కుమార్ ప్రకటనలో తెలిపారు. ఈనెల 18న ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ విడుదలవుతుందని, 25 వరకు నామినేషన్లు స్వీకరిస్తామని, 26న నామినేషన్ల పరిశీలన, నామినేషన్ల ఉపసంహరణకు 29న చివరి తేదీ అని తెలిపారు. అభ్యర్థులు నామినేషన్ల దాఖలకు 13 రకాల డాక్యుమెంట్లను తీసుకురావాలని సూచించారు. ఆయా రోజుల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు **స్వీకరిస్తామని**, పార్లమెంటరీ నియోజకవ**ర్గం కోసం ఫాం**-2ఏ, అసెంబ్లీ నియోజకవ**ర్గం కోసం ఫాం**-2బీ సమర్పించాల్సి ఉంటు**ందన్నారు.**

ముఖ్యమంత్రిపై దాడి హేయం

భీమవరం(ప్రకాశం చౌక్): **ముఖ్యమంత్రి** వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై **దాడి హేయమైన** చర్య అని రాజకీయల్లో ఇటు**వంటి దాడులను** తీవ్రంగా ఖండిస్తున్నానని **ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర** క్రిస్టియన్ మైనార్టీ సెల్ **అధ్యక్షుడు మేడిది** జాన్సన్ అన్నారు. సోమవా**రం భీమవరంలో** దళిత నాయకులతో కలిసి **ఆయన విలేకరు**లతో మాట్లాడారు. సీఎం జగన్‌కు ప్రజల నుంచి వస్తున్న అపూర్వ స్పందన చూసి ఓర్వలేక దాడులకు పాల్పడుతున్నారన్నారు. ఆయన విజయాన్ని అడ్డుకునే శక్తి చంద్రబాబు, పవన్‌కు లేదని దళిత సంఘాల నాయకులు అన్నారు. స్టేట్ వైఎంసీఏ వైస్ చైర్మన్ తూల్లూరి చంటి, భీమవరం క్రిస్టియన్ సెల్ ప్రెసిడెంట్ మేడిది శ్యామ్, వైఎస్సార్‌సీపీ నాయకులు, అడ్వకేట్ గుంటి ప్రభు పాల్గొన్నారు.

వచ్చేనెలలో నాటిక పోటీలు

యలమంచిలి: కొంతేరులో 42వ వార్షిక అఖిల భారత స్థాయి నాటిక పోటీలు వచ్చేనెల 17, 18, 19 తేదీల్లో నిర్వహించనున్నారు. యూత్ క్లబ్ అధ్యక్షుడు అంబటి మురళీకృష్ణ అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు క్లబ్ కార్యదర్శి గంటా ముత్యాల రావునాయుడు తెలిపారు.

జనం గుండెల్లో కొలువైన అభిమాన **నేతను** చూసేందుకు జన కెరటం ఎగిసిపడింది.. కారుచీకట్లలో కాంతులు నింపే సూరీ**డును** చూసేందుకు రోడ్లన్నీ జన సంద్రంగా మారాయి.. అడుగడుగునా ప్రజాభిమానం వెల్లువలా ఉప్పొంగింది.. మేమంతా సిద్ధం బస్సు యాత్ర ఏలూరు జిల్లాలో ప్రవేశించడంతో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చూసేందుకు రోడ్ల వెంబడి బారులు తీరారు. ప్రజలే ఊపిరిగా ప్రతిపక్షాలతో పోరాటం చేస్తున్న సీఎం జగన్‌కు ఏలూరులోని కలపర్రు టోల్‌ప్లాజా వద్ద పార్టీ నేతలు, **అభిమానులు అఖండ స్వాగతం పలికారు.**



ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం జగన్

గుండుగొలనులో కేరింతలు కొడుతున్న పార్టీ శ్రేణులు, అభిమానులు



సీఎం జగన్‌తో ఎమ్మెల్యేలు వాసుబాబు, కొఠారు, ఎంపీ అభ్యర్థి సునీల్‌కుమార్

అభిమాన ప్రభంజనం

సాక్షి ప్రతినిధి, ఏలూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మేమంతా సిద్ధం బస్సు యాత్ర సోమవారం రాత్రి కృష్ణా జిల్లా నుంచి ఏలూరు జిల్లాలోకి ప్రవేశించింది. కలపర్రు టోల్‌ప్లాజా వద్ద జన నేత జగనన్నకు పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు అపూర్వ స్వాగతం పలికారు. టోల్‌ప్లాజా వద్ద భారీ ఎత్తున బాణసంచా కాల్చుతూ, డీజే బాక్సులతో జగనన్న పాటలతో, మోటారు సైకిళ్ల ర్యాలీలు, సీఎం జగన్ ఫొటోలు, ఫ్లెక్సీలు, ప్లకార్డులతో బారులు తీరారు. బస్సు యాత్ర టోల్‌ప్లాజా వద్దకు రాగానే భారీగా చేరుకున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు సీఎం జగన్‌ను చూసేందుకు పోటీపడ్డారు. క్రేన్లతో గజమాలలతో పార్టీ నాయకులు స్వాగతం పలికారు. 100 గుమ్మడికాయలతో మహిళా నేతలు, మహిళలు ఆయనకు దిష్టి తీసి బస్సు యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

ప్రజాప్రతినిధుల స్వాగతం

బస్సు యాత్రకు పార్టీ రీజనల్ కో–ఆర్డినేటర్, ఎంపీ పి.మిథున్‌రెడ్డి, ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని, జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్, చింతలపూడి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు, ఏలూరు మేయర్ షేక్ నూర్జహాన్ ఘన స్వాగతం పలికారు.

అడుగడుగునా నీరాజనం

- ఏలూరు జిల్లాలోకి సీఎం వైఎస్ జగన్ బస్సు యాత్ర
- కలపర్రు వద్ద అఖండ స్వాగతం
- ఏలూరు, దెందులూరు, ఉంగుటూరులో అపూర్వ స్వాగతం
- రాత్రి వేళలోనూ ఎదురుచూసిన అభిమానులు
- కాన్వాయ్ వెంట పరుగులు తీసిన జనం

జై జగన్ అంటూ..

బస్సు యాత్రకు ప్రజలు నీరాజనాలు పలికారు. ఏలూరు జాతీయ రహదారి కలపర్రు వద్ద భారీ ఎత్తున అభిమాన కెరటం ఎగసిపడగా.. ఏలూరు శివారు ఆశ్రం జంక్షన్‌లో జగనోత్సాహం.. దెందులూరు, కొవ్వలి, సత్యనారాయణపురం ప్రాంతాల్లో అభిమానం బారులుతీరగా.. ఉంగుటూరు నియోజకవర్గంలోకి ప్రవేశించగానే గుండుగొలను సెంటర్ **జన సంద్రంగా మారింది. కొల్లేరు లంక గ్రామాల నుంచి** రాత్రివేళలోనూ భారీ ఎత్తున జనం చేరుకుని జగనన్నను చూసేందుకు పోటీపడ్డారు. ఆగడాలలంక, చెట్టున్నపాడు, లక్ష్మీపురం, భోగాపురం తదితర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో జనం జగన్‌ను చూసేందుకు గంటల కొద్దీ నిరీక్షించారు. వెంటనే సీఎం జగన్ బస్సు పైకి వచ్చి ప్రజలకు అభివాదం చేశారు. అనంతరం భీమడోలు సెంటర్, కురెళ్లగూడెం, పూళ్ల సెంటరు, కైకరం, నారాయణపురం వద్ద రోడ్ల వెంబడి పెద్ద సంఖ్యలో ప్రజలు సీఎం జగన్‌కి స్వాగతం పలికారు. వారందరికీ ఆయన బస్సు పైకి ఎక్కి ముఖ్యమంత్రి అభివాదం చేశారు. అనంతరం నారాయణపురంలో ఏర్పాటు చేసిన రాత్రి బస ప్రాంతానికి సీఎం జగన్ చేరుకున్నారు.

పటిష్ట బందోబస్తు

ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్ నేతృత్వంలో ఎస్పీ డి.మేరీ ప్రశాంతి పర్యవేక్షణలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. సీఎం జగన్‌తో పా టు రీజనల్ కో–ఆర్డినేటర్ పి.మిథున్‌రెడ్డి, పార్టీ రా ష్ట్ర ప్రధాన కార్యదదర్శి, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, ఎంపీ అయోధ్య రామిరెడ్డి, మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని నాని, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నా ని, గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఉన్నారు.

క్లుప్తంగా

సీఎం పర్యటనకు ట్రయల్ రన్



ట్రయల్ రన్ చేస్తున్న బస్సు

తాడేపల్లిగూడెం: సీఎం మేమంతా సిద్ధం బస్సు యాత్రకు సంబంధించి సోమవారం తాడేపల్లిగూడెం, ఉంగుటూరు నియోజకవర్గాలలో నిర్ణయించిన రూట్ మ్యాప్ ప్రకారం అధికారులు ట్రయల్ రన్ నిర్వహించారు. భీమవరంలో బహిరంగ సభ అనంతరం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బస్సు యాత్ర ఉంగుటూరు నియోజకవర్గంలోని చిలకంపాడు, తాడేపల్లిగూడెం నియోజకవర్గం ముదునూరు శివారు పేట మీదుగా చిలకంపాడు లాకులు, ఉంగుటూరు నియోజకవర్గంలోని కాశిపాడు మీదుగా, తాడేపల్లిగూడెం నియోజకవర్గంలోని రావిపాడు వరకు సాగనుంది. అక్కడ నుంచి తణుకు నియోజకవర్గంలోకి బస్సు యాత్ర ప్రవేశిస్తుంది. దీనికి సంబంధించి అధికారులు సోమవారం ట్రయల్ రన్ నిర్వహించారు.

భద్రాచలానికి ఆర్టీసీ ప్రత్యేక సర్వీసు

జంగారెడ్డిగూడెం: శ్రీరామనవమి సందర్భంగా జంగారెడ్డిగూడెం ఆర్టీసీ డిపో నుంచి భద్రాచలానికి ఈనెల 17న ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ గంగాధర్ చెప్పారు. జంగారెడ్డిగూడెం డిపో నుంచి మంగళవారం ఉదయం 8 గంటల నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నామన్నారు.

వస్తున్నాయి జగన్నాథ రథచక్రాలు

- నేడు పశ్చిమలోకి 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర
- భీమవరంలో సీఎం వైఎస్ జగన్ బహిరంగ సభ
- హాజరుకానున్న రెండు లక్షల మంది ప్రజలు.. చురుగ్గా ఏర్పాట్లు
- ఉండి, భీమవరం, తాడేపల్లిగూడెం, తణుకు నియోజకవర్గాల మీదుగా సాగనున్న యాత్ర
- భారీగా పోలీసు బందోబస్తు

ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర మంగళవారం పశ్చిమగోదావరి జిల్లాలోకి ప్రవేశించనుంది. ఉండి, భీమవరం, తాడేపల్లిగూడెం, తణుకు నియోజకవర్గాల మీదుగా యాత్ర సాగనుంది. భీమవరం బహిరంగ సభలో సీఎం వైఎస్ జగన్ పాల్గొని ప్రసంగించనున్నారు. రెండు లక్షల మంది పాల్గొనేందుకు వీలుగా సభ ఏర్పాట్లు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో పార్టీ అభ్యర్థులను సీఎం వైఎస్ జగన్ ప్రజలకు పరిచయం చేయనున్నారు.



మేమంతా సిద్ధం బహిరంగ సభకు చురుగ్గా సాగుతున్న ఏర్పాట్లు



భీమవరంలో బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీ మిథున్‌రెడ్డి తదితరులు

సాక్షి, భీమవరం: ఎన్నికల శంఖారావం పూరించిన అనంతరం బస్సు యాత్ర ద్వారా జిల్లాకు విచ్చేస్తున్న జననేత, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దారి పొడవునా ఘన స్వాగతం పలికేందుకు జిల్లా వాసులు సిద్ధమయ్యారు. సోమవారం నాడే సీఎం జగన్ జిల్లా పర్యటనకు షెడ్యూల్ నిర్ణయించినప్పటికీ కృష్ణా జిల్లా సింగ్‌నగర్ వద్ద ఆయనపై హత్యాయత్నం జరిగిన నేపథ్యంలో నుదుటిపై తీవ్ర గాయమై ఒక రోజు పర్యటన ఆలస్యమైంది. నిర్ణీత షెడ్యూల్ మేరకు మంగళవారం జిల్లాలోని ఉండి, భీమవరం, తాడేపల్లిగూడెం, తణుకు నియోజకవర్గాల్లో పర్యటిస్తారు.

బస్సు యాత్ర సాగుతుందిలా..

ఏలూరు జిల్లా నారాయణపురంలో ఏర్పాటు చేసిన నైట్‌హాల్ట్ నుంచి మంగళవారం ఉదయం 9 గంటలకు సీఎం వైఎస్ జగన్ బస్సుయాత్ర మొదలవుతుంది. రాచూరు, నిడమర్రు, గణపవరం, కోలమూరు మీదుగా రోడ్ షో నిర్వహించి మధ్యాహ్నం 12 గంటల సమయానికి ఉండిలో ఏర్పాటు చేసిన లంచ్ క్యాంపు వద్దకు చేరుకుంటుంది. భోజన విరామం అనంతరం సాయంత్రం 4 గంటలకు బయలుదేరి రోడ్‌షో ద్వారా 4.30 గంటల సమయానికి భీమవరం బైపాస్ రోడ్డులోని మెంటేవారి తోట ప్రాంతంలో ఏర్పాటుచే సిన బహిరంగ సభా ప్రాంతానికి సీఎం చేరుకుంటారు. 5.30 గంటల వరకు బహిరంగ సభలో పాల్గొంటారు. అనంతరం పాలకోడేరు మండలం గరగపర్రు, ఉణుదుర్రు క్రాస్, సీహెచ్ అగ్రహారం, పెంటపాడు మండలం ముదునూరు, రావిపాడు, తణుకు మండలం దువ్వ, తణుకు క్రాస్, తూర్పుగోదావరి జిల్లా పెరవలి మీదుగా రాత్రి 8.30 గంటల సమయానికి డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఈతకోటలో ఏర్పాటు చేసిన నైట్‌హాల్ట్ వద్దకు చేరుకుంటారు. ఉదయం నుంచి రాత్రి వరకు 103 కిలోమీటర్ల మేర యాత్ర జరగనుంది. సంక్షేమ సారథిని చూసేందుకు, ఆయన్ను కలిసి ఘన స్వాగతం పలికేందుకు దారిపొడవునా పార్టీ శ్రేణులతో పాటు ప్రజలు సిద్ధమవుతున్నారు.

బహిరంగ సభకు చురుగ్గా ఏర్పాట్లు

యాత్రలో భాగంగా భీమవరంలో మేమంతా సిద్ధం బహిరంగ సభలో సీఎం వైఎస్ జగన్ పాల్గొంటారు. బైపాస్ రోడ్డు మెంటేవారి తోట ఏరియాలోని సువిశాల ప్రాంగణంలో సభ ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. జిల్లా నలుమూలల నుంచి రెండు లక్షల మందికి పైగా ప్రజలు హాజరవుతారని అంచనా. తొక్కిసలాటకు ఆస్కారం లేకుండా బారికేడ్లు, గ్యాలరీలు ఏర్పాటు చేస్తున్నారు. సీఎం వేదిక నుంచి సభాప్రాంగణంలో ప్రజల మధ్యలోకి నడిచి వెళ్లేలా ర్యాంప్ సిద్ధం చేశారు.

బహిరంగ సభ విజయవంతం చేయాలి

భీమవరంలోని మేమంతా సిద్ధం బహిరంగ సభను వైఎస్సార్ సీపీ కుటుంబ సభ్యులు విజయవంతం చేయాలని పార్టీ ఉభయగోదావరి జిల్లాల రీజనల్ కో–ఆర్డినేటర్, ఎంపీ మిథున్‌రెడ్డి కోరారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, పార్టీ నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలతో కలిసి బహిరంగ సభ ఏర్పాట్లను సోమవారం సాయంత్రం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మిథున్‌రెడ్డి మాట్లాడుతూ మేమంతా సిద్ధం బస్సు యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా సాగుతోందన్నారు. ఎక్కడికక్కడ ప్రజలు యాత్రను స్వాగతిస్తున్నారన్నారు. భీమవరం బహిరంగ సభలో గోదావరి జిల్లాల్లోని వైఎస్సార్ సీపీ అభ్యర్థులను సీఎం వైఎస్ జగన్ స్వయంగా ప్రజలకు పరిచయం చేస్తారని వివరించారు. ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ బహిరంగ సభకు రెండు లక్షల మంది జనం హాజరవుతారన్నారు. జిల్లా కేంద్రం చేయడంతో పాటు పలుమార్లు ఇక్కడకు రావడం ద్వారా భీమవరంపై సీఎం జగన్ ప్రత్యేక అభిమానాన్ని చాటుకుంటున్నారన్నారు. భీమవరంలో స్వాతంత్ర్యవీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహం ఏర్పాటు విషయంలోనూ ఎంతో సహకారం అందించారని కృతజ్ఞతలు తెలిపారు. నరసాపురం ఎంపీ అభ్యర్థి ఉమాబాల మాట్లాడుతూ పాలనలో మహిళ సంక్షేమానికి సీఎం జగన్ పెద్దపీట వేశారన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వస్తున్న అభిమాన నేతకు అడుగడుగునా ఘనస్వాగతం పలికేందుకు మహిళలంతా ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారన్నారు.

క్రీడల్లో విద్యా భవన్స్ విద్యార్థుల ప్రతిభ



క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

భీమవరం: పట్టణంలోని భారతీయ విద్యా భవన్స్ గ్రీన్ ఫీల్డ్స్ పాఠశాల విద్యార్థులు క్రీడా పోటీల్లో విజయకేతనం ఎగురవేశారని స్కూల్ డైరెక్టర్ ఎంఎస్ఎన్ మూర్తి, ప్రిన్సిపాల్ ఐ.మనోహర్ చెప్పారు. భీమవరంలో నిర్వహించిన ఇంటర్ స్కూల్ వాలీబాల్ పోటీల్లో స్కూల్ బాలుర జట్టు తృతీయ స్థానం కైవసం చేసుకుందన్నారు. అలాగే ఈ నెల 14న గుంటూరులో నిర్వహించిన ఇంటర్ స్కూల్ బాస్కెట్‌బాల్ పోటీల్లో బాలికల విభాగంలో పి.పవీనాకుమారి బెస్ట్ డిఫెండర్ అవార్డును గెలుచుకుందన్నారు. విజేతలను సోమవారం స్కూల్లో డైరెక్టర్ ఎమ్ఎస్ఎన్ మూర్తి, ప్రిన్సిపాల్ ఐ.మనోహర్, వైస్ ప్రిన్సిపాల్ ఎంవీ సూర్యన్ అభినందించారు.

శరవేగంగా రైల్వే ట్రాక్ పునరుద్ధరణ



దుంపగడప రైల్వే గేటు ప్రాంతంలో కొత్త రైలు పట్టాల్ని అమర్చుతున్న దృశ్యం

ఆకివీడు: బ్రాంచ్ రైల్వే లైన్‌లో భీమవరం–గుడివాడ మధ్య పాత రైల్వే ట్రాక్ స్థానే కొత్త ట్రాక్ పునరుద్ధరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. భీమవరం టౌన్ రైల్వేస్టేషన్ నుంచి ఈ పనులు ప్రారంభం కాగా, పాత ట్రాక్‌కు సమాంతరంగా కొత్త ట్రాక్‌ను నిర్మిస్తున్నారు. పాత ట్రాక్‌ను ముక్కలు ముక్కలుగా కోసి, స్లీపర్‌లతో పాటు పట్టాల్ని తొలగిస్తున్నారు. అదే సమయంలో స్లీపర్లతో కలిగిన కొత్త ట్రాక్‌ను అమర్చుతున్నారు. దీని కోసం ఆధునిక యంత్రాన్ని ఉపయోగిస్తున్నారు. పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఆయా ప్రాంతాల్లో రాళ్లను కూలీలతో తొలగిస్తున్నారు. బ్రిటీష్ కాలంలో ఏర్పాటు చేసిన రైలు పట్టాల్ని మారుస్తూ దక్షిణ మధ్య రైల్వే ఇటీవల చర్యలు చేపట్టింది. విజయవాడ–భీమవరం, భీమవరం–నర్సాపురం, భీమవరం–నిడదవోలు బ్రాంచి రైల్వే లైన్లలో ఆధునికీకరణ పనులు పూర్తి అయ్యాయి. డబ్లింగ్, విద్యుద్దీకరణ, రైల్వేస్టేషన్ల అభివృద్ధి పనులు పూర్తి చేశారు. బ్రాంచి లైను నుంచి ఇటీవల కాలంలో గూడ్సు వ్యాగన్ల రాకపోకలు అధికమయ్యాయి. భారీ లోడుతో వ్యాగన్లు ఒకదాని వెనుక ఒకటి ప్రధాన లైన్ గుండా వెళ్లడంతో పాత పట్టాలు మరమ్మతులకు గురయ్యే అవకాశం ఉండటంతో వాటిని తొలగించి కొత్త పట్టాల్ని ఏర్పాటు చేస్తున్నట్లు రైల్వే ఇంజనీరింగ్ అధికారి ఒకరు సోమవారం తెలిపారు. కొత్త పట్టాల పనుల కారణంగా ఆయా రైల్వే గేట్ల మూసివేతతో వాహనచోదకులకు, స్థానికులకు ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి ఆయా గేట్లను తెరుస్తున్నట్లు తెలిపారు.

జెడ్పీ స్థాయీ సంఘ సమావేశం



స్థాయీ సంఘాల సమావేశం దృశ్యం

ఏలూరు (మెట్రో): ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ కార్యాలయంలో సోమవారం జెడ్పీ స్థాయీ సంఘ సమావేశం వివిధ శాఖల జిల్లా అధికారులతో చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. సమావేశంలో ప్రణాళిక, ఆర్థిక స్థాయి కమిటీ, గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయ, విద్య, వైద్య సేవలు, మహిళా సంక్షేమం, సాంఘీక సంక్షేమం, ఉపాధి హామీ పనులు, రోడ్లు, భవనాలు, పంచాయతీరాజ్ పనులు, తాగునీరు, విద్యుత్, రబీ సీజన్‌లో ఆర్‌బీకేల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు తదితర అభివృద్ధి అంశాలపై వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికలను సమావేశంలో వివరించి చర్చించారు. సమావేశంలో జెడ్పీ సీఈవో కేఎస్ఎస్ సుబ్బారావు, డిప్యూటీ సీఈవో నిర్మలా జ్యోతి, వివిధ శాఖల ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా, అధికారులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న అగ్నిమాపక విన్యాసాలు

భీమడోలు: అగ్ని ప్రమాదాల నివారణ, నియంత్రణలపై భీమడోలు జంక్షన్ వద్ద సోమవారం అగ్నిమాపక శాఖ సిబ్బంది నిర్వహించిన అగ్నిమాపక విన్యాసాలు ఆకట్టుకున్నాయి. భీమడోలు అగ్నిమాపక అధికారి జి.నాగరాజు ఆధ్వర్యంలో ఫైర్ సిబ్బంది ట్రిబుల్ పర్పస్ పరికరాన్ని వినియోగించి మంటలను అదుపులోకి తీసుకురావడం, రసాయనాలు, ఆయిల్ ట్యాంకర్లు, ఫ్యాక్టరీల్లో జరిగే పెను ప్రమాదాలను ఫోమ్‌తో అరికట్టడంపై ప్రదర్శనలు నిర్వహించారు.

సీఎం బస్సు యాత్రకు పటిష్ట భద్రత



పోలీసు సిబ్బందికి సీఎం బస్సు యాత్ర బందోబస్తు విధులను కేటాయిస్తున్న దృశ్యం



ఉండిలో డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేస్తున్న భద్రతా సిబ్బంది

ఉండి : జిల్లాలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేమంతా సిద్ధం బస్సు యాత్ర కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సాగనుంది. గణపవరం మండలం సరిపల్లి నుంచి ఆరేడు గ్రామం వద్ద బస్సు యాత్ర ఉండి మండలంలో ప్రవేశిస్తుంది. వైఎస్సార్ సీపీ ఉండి ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నర్సింహరాజు, పార్టీ శ్రేణులు ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. అక్కడ నుంచి కోలమూరు, పాములపర్రు, ఉండి సెంటర్ మీదుగా ఎన్నార్పీ అగ్రహారం వచ్చిన అనంతరం వాండ్రం గ్రామ శివారులో జాతీయ రహదారిని ఆనుకున్న ఉన్న కల్యాణ మండపం వద్ద భోజన విరామం అనంతరం నాలుగు గంటలకు తిరిగి బస్సు యాత్ర ప్రారంభమై భీమవరం చేరుకుంటుంది. అక్కడ బహిరంగ సభలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. మండలంలో సుమారు 15 కి.మీ. మేర బస్సుయాత్ర కొనసాగనుంది. ఇప్పటికే నియోజకవర్గంలోని ఉండి, కాళ్ల, ఆకివీడు, పాలకోడేరు మండలాలకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఉండికి తరలివచ్చేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా పోలీసు అధికారులు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

వైఎస్సార్ సీపీలోకి భారీగా చేరికలు



ఉప ముఖ్యమంత్రి కొట్టు సమక్షంలో పార్టీలో చేరిన తాళ్లముదునూరుపాడు యువకులు

తాడేపల్లిగూడెం అర్బన్: పట్టణంలోని 18వ వార్డు తాళ్లముదునూరుపాడుకు చెందిన యువకులు, పెద్దలు సుమారు 100 మందికి పైగా ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి మంత్రి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. సోమవారం రాత్రి తాళ్లముదునూరుపాడు వార్డు ఇన్‌చార్జి మేడపాటి జనార్దనరెడ్డి అధ్యక్షతన వైఎస్సార్ సీపీ ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలన, తాడేపల్లిగూడెంలో అభివృద్ధి, శాంతిభద్రతలకు కొట్టు సత్యనారాయణ నాయకత్వాన్ని బలపరుస్తూ తామంతా వైఎస్సార్ సీపీలో చేరామన్నారు. వైఎస్సార్ సీపీ మళ్ళీ అధికారంలోకి రావడానికి వైఎస్ జగన్‌మోహనరెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా, మంత్రి కొట్టును మళ్లీ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. పట్టణానికి చెందిన బీసీ నాయకులు వేముల గాంధీ, ఆయన సోదరుడు వేముల సతీష్ 18 వార్డులోని ఆత్మీయ సమావేశంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరిని మంత్రి కొట్టు సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

మహిళపై దాడి కేసులో వ్యక్తి అరెస్టు

ఆకివీడు: ఒంటరిగా నడిచి వెళుతున్న ఓ మహిళపై దాడి చేసి పరారైన ఓ వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్సై బీ.నాగబాబు చెప్పారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పట్టణానికి చెందిన కారాక రమణ అనే మహిళ స్థానిక హోటల్‌లో పనిచేస్తోంది. ఆదివారం రాత్రి హోటల్‌లో పనిచేసిన అనంతరం ఆమె హైవేపై నడుచుకుంటూ ఇంటికి వెళుతుండగా ఓ యువకుడు అడ్డగించి ఆమె నుంచి రూ.1,500 లాక్కుని తలపై కొట్టి పరారయ్యాడు. రమణ కేకలు వేయడంతో అటుగా వెళుతున్న ఇద్దరు వ్యక్తులు ఆమెను చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రిలో చేర్పించారు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా, స్థానిక రైల్వేస్టేషన్‌లో ఉన్న నిందితుడు పాలపర్తి సాంబయ్య ఎలియాస్ కార్తీక్‌ను అరెస్టు చేసినట్లు ఎస్సై చెప్పారు. నిందితుడిని గుంటూరులోని సంపత్ నగర్ కాలనీకి చెందిన వ్యక్తిగా గుర్తించామన్నారు. గుంటూరు నుంచి వచ్చి ఆకివీడు ప్రాంతంలో తిరుగుతున్నట్లు సమాచారం అందడంతో రైల్వేస్టేషన్‌లో ఆకస్మిక తనిఖీ చేసి పట్టుకున్నట్లు తెలిపారు.

క్లుప్తంగా

సీఎంను కలిసిన వడ్డి



కేసరపల్లిలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన అప్పడా వైస్‌చైర్మన్ వడ్డి రఘురాం

తాడేపల్లిగూడెం: ముఖ్యమంత్రి సీఎం జగన్ మోహన్‌రెడ్డిని కేసరపల్లి వద్ద సోమవారం అప్పడా వైస్ చైర్మన్ వడ్డి రఘురాం కలిశారు. సీఎంపై దాడి నేపథ్యంలో సీఎంను కలిసి ఆరోగ్య విషయాలు అడిగితెలుసుకున్నారు.

ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు



రైతులకు సూచనలిస్తున్న వ్యవసాయాధికారి పార్థసారథి

పెంటపాడు: మండలంలో ధాన్యం మాసూళ్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. వరి కోత యంత్రాల వినియోగంలో రైతులు నిమగ్నమయ్యారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోళ్ల కేంద్రాల ద్వారా ముమ్మరంగా ధాన్యం ఒబ్బిడి అవుతోంది. పలువురు రైతుల నుంచి కొనుగోలు కేంద్రాల సిబ్బంది ధాన్యం సేకరణ చేస్తున్నారు. పలు ఆర్బీకేల వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యంలోని తేమ శాతాన్ని అధికారులు పరిశీలించారు. మండలంలో 21 వేల ఎకరాలకు గాను ఇప్పటివరకు 25 శాతం మాసూళ్లు పూర్తయినట్లు మండల వ్యవసాయాధికారి కె. పార్థసారథి తెలిపారు. ఆయన సోమవారం పలు ఆర్బీకేలను సందర్శించి సిబ్బందితో మాట్లాడారు. ధాన్యం సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

ఆదర్శప్రాయుడు అంబేడ్కర్



బహుమతులు పొందిన విద్యార్థులతో మానవత సభ్యులు

పెంటపాడు: నేటి తరానికి రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్.అంబేడ్కర్ ఆదర్శప్రాయుడని జిల్లా మానవత సంస్థ చైర్మన్ తాడేపల్లి మోహనరావు తెలిపారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా జిల్లా మానవత సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపన్యాస, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బాలాజీ,ఎంఈవో రామకృష్ణలు మాట్లాడుతూ అంబేడ్కర్ చరిత్ర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమన్నారు.

వేల్పూరులో 16 మంది వలంటీర్ల రాజీనామా



ఎల్.అగ్రహారం పంచాయతీ కార్యదర్శికి రాజీనామా పత్రాలు అందజేస్తున్న దృశ్యం

తణుకు టౌన్: మండలంలోని వేల్పూరు గ్రామానికి చెందిన 16మంది వలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయ కార్యదర్శిలకు రాజీనామా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వలంటీర్లు మాట్లాడుతూ నిజాయితీతో ప్రజలకు సేవ చేస్తున్నప్పటికీ తమను జనసేన, టీడీపీ నాయకులు రాజకీయంలోకి లాగారని, నాయకుల తప్పుడు ఆరోపణ చేయడం వల్ల తీవ్ర మనస్థాపానికి గురై రాజీనామా చేస్తున్నామన్నారు. కరోనా కష్టకాలంలో ప్రజల మన్ననలు అందుకున్నామని తెలిపారు.

ఎల్.అగ్రహారంలో వలంటీర్ల రాజీనామా


తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని ఎల్. అగ్రహారం గ్రామానికి చెందిన పలువురు వలంటీర్లు తమ పోస్టులకు సోమవారం రాజీనామా చేశారు. సొసైటీ డైరెక్టర్ నీలపాల రామన్న, సచివాలయ కన్వీనర్లు కొత్తపల్లి ప్రసాద్, శీలంశెట్టి బాలాజీ ఆధ్వర్యంలో తమ రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శి దూలం శ్రీరామ్‌కు అందజేశారు.

ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ

వీరవాసరం: సీతారామ, లక్ష్మణ, ఆంజనేయ స్వామి వార్ల ఆలయ పునర్నిర్మాణ భూమి పూజ మహోత్సవం వీరవల్లివారిపాలెంలో సోమవారం నిర్వహించారు. బాలం సుధీర్-మోహిని దంపతులు భూమి పూజ నిర్వహించారు. గ్రామంలో శోభాయాత్ర కన్నుల చేశారు. ఈ కార్యక్రమంలో నరసాపురం పార్లమెంట్ వైఎస్సార్ సీపీ అభ్యర్థి గూడూరి ఉమా బాల దంపతులు, పాలకొల్లు నియోజకవర్గం వైఎస్సార్ సీపీ అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) దంపతులు, టీటీడీ పాలక మండలి సభ్యుడు మేక శేషుబాబు పాల్గొన్నారు.

ఆరోగ్యమస్తు

- పేదలకు కార్పొరేట్ వైద్యం
- ఏరియా ఆస్పత్రిలో అధునాతన వైద్యసేవలు
- ఐదేళ్లలో కోట్ల రూపాయల వ్యయం



గూడెం ఏరియా ఆస్పత్రిలో ఆక్సిజన్ ప్లాంటు

తాడేపల్లిగూడెం: గతంలో ఏదైనా రోగమొస్తే నయం చేసుకోవడానికి ఆస్తులు అమ్ముకోవాల్సి వచ్చేది. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలన్న సంకల్పంతో మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టి లక్షలాది మందికి పునర్జన్మని ప్రసాదించారు. ఆయన కుమారుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరో అడుగు ముందుకేసి అదే వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని పేదల పాలిట అపర సంజీవినిగా మార్చారు. వైద్యం కోసం ఏ కుటుంబ రోడ్డున పడకుండా, ఏ వ్యాధికైనా వారికయ్యే ఖర్చంతా ప్రభుత్వమే భరించేలా ఆరోగ్యశ్రీ పథకంలో ఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ.5లక్షలుగా ఉన్న పరిమితిని రూ.25లక్షలకు పెంచారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయంపై లబ్ధిదారులంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పెద్ద నగరాలలో ఉన్న ఆస్పత్రుల స్థాయిలో వైద్య సేవలను ఏరియా, జిల్లా , పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో సైతం చేరువ చేశారు. గడచిన ఐదు సంవత్సరాల కాలంలో చూసుకుంటే అధునాతన ఎక్స్‌రే పరికరాలతో పాటు, అత్యవసరాల కోసం రక్తబ్యాంకును ఏర్పాటు చేశారు. కోవిడ్ తరుణంలో విలవిలలాడే జీవితాలకు ఊపిరిలూదడానికి కోట్లాది రూపాయలను వెచ్చించి ఆక్సిజన్ యూనిట్లను సమకూర్చారు. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ఆయుష్మాన్ భారత్ వంటి పథకాల ద్వారా వచ్చిన నిధులతో ఎన్నో వైద్య సదుపాయాలను రోగులకు చేరువ చేశారు. నవజాత శిశువుల కోసం , మధుమేహ వ్యాధిగ్రస్తుల కోసం డయాలసిస్ కేంద్రాలు, ప్రమాదాల్లో గాయపడిన వారిని బతికించడానికి ట్రామా సేవలను అందుబాటులోకి తెచ్చారు. ఈ క్రమంలో తాడేపల్లిగూడెం ఏరియా ఆస్పత్రిలో గడచిన ఐదేళ్ల కాలంలో డిప్యూటీసీఎం, దేవదాయ శాఖామంత్రి కొట్టు సత్యనారాయణ చొరవతో కోట్లాది రూపాయలతో అధునాతన సౌకర్యాలను సమకూర్చారు. వాటిలో కొన్ని పనులు పురోగతిలో ఉన్నాయి.

ఇది కదా.. అభివృద్ధి



ఏరియా ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ (ఫైల్)



పరిశోధనాశాలలో ఉన్న అధునాతన పరికరాలు

అందుబాటులోకి వచ్చిన అధునాతన సౌకర్యాలివే

- లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్ ప్లాంటు – మూడు కోట్ల రూపాయల వ్యయం
- మాతా శిశువుల సహాయక సేవల భవనం –11.22 కోట్లు
- హార్మోన్, థైరాయిడ్ టెస్టుల కోసం ఐపీహెచ్ ల్యాబ్ –1.4 కోట్లు
- లీక్ ప్రూఫ్‌ల కోసం –29.5 లక్షలు
- ఎక్స్‌రే అవసరాల కోసం 300ఎంఏ మిషన్
- ఏరియా ఆస్పత్రుల్లో తొలి బ్లడ్ బ్యాంకు గూడెంలో ఏర్పాటు.
- వైరాలజీ, సోనాలజీ, మైక్రోబయాలజీ, పెథాలజీ, సిరాలజీ, కల్చర్ అండ్ సెన్సివిటీ, సీడీ4, సిడినాట్ అత్యాధునిక పరికరాల్లో ల్యాబ్ ఏర్పాటు.
- నవజాత శిశువు స్థిరీకరణ విభాగం, ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ యూనిట్ ఏర్పాటు.

జిల్లాలో తొలిసారిగా స్కిల్ ల్యాబ్ ఏర్పాటు వంటి వాటితో పాటు మరిన్ని సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చారు. రోగులకోసం ఓపీ లాంజ్, సీసీ టీవీలు, రిసెప్షన్, ఓపీ విభాగాలలో కంప్యూటర్లు ప్రింటర్లు ఏర్పాటుచేశారు. వాష్‌రూమ్‌లు, డ్రెయినేజీ సౌకర్యాలను మెరుగుపర్చారు. ఆర్‌ఓ ప్లాంటు ఏర్పాటు చేశారు. వార్డుల్లో 40కొత్త బెడ్లు సమకూర్చారు. మూడుబెడ్ల సామర్థ్యంతో ఐసీయు విభాగం, ఆధునిక పరికరాలతో ఆపరేషన్ థియేటర్, గైనిక్ ఓపి విభాగంలో ఏసీ ఏర్పాటు చేశారు. ఇంతకు ముందే ఆస్పత్రిలో ఉన్న సీమాంక్ కేంద్రం, డయాలసిస్ కేంద్రాలను మరింత మెరుగుపర్చారు.

ప్రభుత్వ సహకారంతో సేవలు విస్తరించాం



రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక మంత్రి కొట్టు సత్యనారాయణల సహకారంతో ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయి సౌకర్యాలను రోగులకు అందజేస్తున్నాం. ఆస్పత్రిలో అన్ని రకాల ప్రమాణాలను పాటించినందుకు గాను 2023వ సంవత్సరంలో జాతీయ గుర్తింపు ఆసుపత్రికి వచ్చింది. కాయకల్ప విభాగంలో జాతీయ స్థాయిలోనే రన్నరప్‌గా నిలిచాం. రోగుల సేవలే పరమావధిగా సిబ్బంది సమన్వయం, సహకారంతో సేవలు అందిస్తున్నాం.

– డాక్టర్ సూర్యనారాయణ, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంటు , తాడేపల్లిగూడెం



ఏరియా ఆస్పత్రిలో నవజాత-శిశువు సేవల విభాగం



నిర్మాణంలో ఉన్న మాతా -శిశు సేవల భవనం

కాలానుగుణ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



రామన్నగూడెం గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం రూరల్: కాలానుగుణ వ్యాధుల పట్ల అపోహలు, ఆందోళన వద్దని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాడేపల్లిగూడెం మలేరియా సబ్‌యూనిట్ అధికారి వై.వి.లక్ష్మణరావు అన్నారు. సోమవారం మండలంలోని రామన్నగూడెం గ్రామంలో ఆరోగ్య కార్యక్రమాల అమలు, ఫ్రైడే, డ్రైడే వెక్టార్ కంట్రోల్, హైజీన్ కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. దోమలు పుట్టకుండా ప్రజలు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేస్తూ పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఆరోగ్య కార్యకర్తలు, దానమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ నాగేశ్వరరావు, ఆశా కార్యకర్తలు శ్యామల, లక్ష్మీకుమారి, దేవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ పునఃప్రతిష్ఠా మహోత్సవం

పెనుమంట్ర: మండలంలోని మార్టేరు గ్రామదేవత శ్రీపోలేరమ్మ అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్ఠా మహోత్సవం సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన ప్రముఖ దాత కోనాల శ్రీనివాసరెడ్డి, శ్రీదేవి దంపతులు ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ పి సత్యనారాయణశాస్త్రి బ్రహ్మత్వంలో శైవాగమ పండితులు శ్రీనివాసుల విజయగోపాలాచార్యుల పర్యవేక్షణలో ప్రతిష్ఠా మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అమెరికాకు చెందిన తేతలి గోపాలరెడ్డి, లలిత దంపతుల ప్రధాన విరాళంతో అమ్మవారి ఆలయాన్ని నిర్మించారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపిద్దాం



తణుకు అర్బన్ 21వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి కారుమూరి కుమార్తె దీపిక



అత్తిలి: కంచుమర్రులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మండల వైఎస్సార్ సీపీ నాయకులు

గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకుల ప్రచారాలు

తణుకు అర్బన్: జగనన్న అందించిన సంక్షేమ పథకాలు పేద వర్గాలకు ఆర్థికంగా బలోపేతం చేసాయని మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు కుమార్తె దీపిక అన్నారు. తణుకు 21వ వార్డులో సోమవారం రాత్రి నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పేదలకు అండగా నిలబడ్డారని అన్నారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీని రూ. 25 లక్షలకు పెంచి పేదల ఆరోగ్యానికి భరోసా కల్పించారన్నారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి రెండు ఓట్లు ఫ్యాన్‌గుర్తుపై వేసి తనతండ్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావును, ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాలను గెలిపించాల్సిందిగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి కారుమూరి అల్లుడు దిలీప్, పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, పట్టణ మహిళా అధ్యక్షురాలు నూకల కనకదుర్గ, వి సీతారాం, తిమ్మరాజు కిరణ్‌కుమార్, ఆచంట ఫణికుమార్, బెజ్జవరపు హేమశ్రీ, ఝాన్సీ లారెన్స్, ఉండ్రాజవరపు గీత తదితరులు పాల్గొన్నారు.

ఇరగవరం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమైందని తణుకు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పొట్ల సురేష్ అన్నారు. సోమవారం పొదలాడలో ఎస్సీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా కారుమూరిని,ఎంపీగా గూడూరి ఉమా బాలాను గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు గెడ్డ ప్రవీణ్, గెడ్డ కుమార్, గెడ్డ చందు కుమార్, టి సుధీర్, జి గోపాల్, బద్ద త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.



తణుకు టౌన్: తేతలిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షుడు బోడపాటి

అత్తిలి: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఖచ్చితంగా అమలు చేసి ప్రజా మన్ననలు పొందిన వ్యక్తి సీఎం జగన్‌మోహన్‌రెడ్డేనని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ అన్నారు. అత్తిలి మండలం కంచుమర్రు గ్రామంలో సోమవారం వైఎస్సార్ సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా పైబోయిన సత్యనారాయణ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో అందించిన సంక్షేమ పథకాలు కొనసాగాలంటే తిరిగి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణి ప్రసాద్, ఎంపీటీసీ సభ్యుడు పురుషోత్తపు నాగ శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ గ్రామపార్టీ అధ్యక్షుడు పెన్మెత్స భాస్కర వెంకటపతిరాజు, ఉపసర్పంచ్ వాసుపల్లి యాకోబు, ఇన్‌ఛార్జ్ ఎంపీపీ సుంకర నాగేశ్వరరావు, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మహ్మద్ అబీబుద్దీన్, మాజీ సర్పంచ్ తేలి సుందరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు గుండె దాసు, తేలి షడ్రిక్, నాయుడు శ్రీనివాస్, జంపన పాండురంగరాజు, ముదునూరి సూరి, తేలి రాజీవ్‌గాంధీ, పోతుల నాగేంద్ర, వెలగల అమ్మిరెడ్డి, ఆకుల పండుస్వామి, శింగంశెట్టి శ్రీనివాస్, ఆకుల బులినాగేశ్వరరావు, నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి, రంభ సూరిబాబు, కంకటాల సతీష్, పి సంపదరావు, ఇల్లూరి సంపదరావు తదితరులు పాల్గొన్నారు.

తణుకు టౌన్: సంక్షేమమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ధ్యేయమని మండల అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు తెలిపారు. సోమవారం తణుకు మండలంలోని వివిధ గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారం ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు కోట నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ గారపాటి పద్మజ, మండల పార్టీ ఉపాధ్యక్షుడు సరెళ్ల వీరతాత, సొసైటీ అధ్యక్షుడు పీ సతీష్ రాజు, నాయకులు కోట స్వామీజీ, దారం శ్రీను, భూపతిరాజు రామకృష్ణంరాజు, గారపాటి బాబూరావు, వలవల కిషోర్, మానేపల్లి సంపత్‌రావు, గెద్దం నాగరాజు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. తణుకు మండలం దువ్వ, వేల్పూరు గ్రామాల్లో ఆయా గ్రామ వైఎస్సార్ సీపీ కమిటీల ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దువ్వలో గ్రామ సర్పంచ్ అడ్డా బాబు, ఎంపీపీ రుద్ర ధనరాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు గోపాల కృష్ణ, మండల రైతు విభాగం అధ్యక్షుడు దండు కృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు. తణుకు మండలం వేల్పూరు గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు నున్న దుర్గాప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు పెనుమర్తి వెంకట్రామన్న, ఎంపీటీసీలు, గ్రామ పంచాయితీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టండి

ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం అర్బన్: అభివృద్ధి, సంక్షేమం, శాంతిభద్రతల కోసం ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీకి పట్టం కట్టాలని ఉప ముఖ్యమంత్రి, తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గం వైఎస్సార్ సీపీ అభ్యర్థి కొట్టు సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. స్థానిక 18వార్డు తాళ్ల ముదునూరుపాడులో సోమవారం వైఎస్సార్ సీపీ ఆత్మీయ సమావేశాన్ని మేడపాటి జనార్థనరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో మేలు పొంది, నాయకుల అండతో కాంట్రాక్టులు చేసి సొమ్ములు సంపాదించుకొని ఇప్పుడు వేరే పార్టీలోకి మారిన వారు విశ్వాస ఘాతులని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గూడెం నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశానని చెప్పారు. తాను తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన 2004 నుంచి 2009 వరకు ఆ ఐదేళ్ల కాలంలో అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చేసి చూపించానని అన్నారు. పట్టణానికి నాలుగు వైపులా నాలుగు లైన్ల రహదారులు, హార్టికల్చర్ యూనివర్సిటీ, ఆంధ్ర యూనివర్సిటీ క్యాంపస్, ప్రభుత్వ పాలిటెక్నిక్, వెటర్నరీ పాలిటెక్నిక్, సెకండ్ ఫ్లైఓవర్, ఇలా అనేక అభివృద్ధి పనులతో తాడేపల్లిగూడెం రూపురేఖలు మార్చామని తెలిపారు. తనకు ముందున్న రాజకీయ నాయకులు రౌడీయిజం, గూండాఇజాన్ని పెంచి పోషిస్తే, తాను ఉక్కు పాదంతో అణచివేసానన్నారు. రౌడీయిజం కావాలా... ప్రశాంతత కావాలో ప్రజలు తేల్చుకోవాలని కోరారు. ఫ్యాను గుర్తుకు ఓటు మరోసారి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్నానన్నారు. తాడేపల్లిగూడెంలో రెండవ అడిషనల్ జిల్లా కోర్టును ఏర్పాటు చేసేందుకు ఎంతో కృషి చేశానన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహనరెడ్డిని గెలిపించాలని కోరారు. శేఖర్‌రెడ్డి, ,చెన్నా జగనార్థన్, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కర్రి అప్పిరెడ్డి, గాంధీరెడ్డి, రెడ్డి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

17 నుంచి భైరాగిమఠంలో శ్రీరామనవమి వేడుకలు



కె. పెంటపాడులో పూజలందుకొంటున్న దేవేరులు

పెంటపాడు: మండలంలోని కె. పెంటపాడు వేణుగోపాలస్వామి ఆలయంలో ఈనెల 17 నుంచి శ్రీరామనవమి ఉత్సవాలు వైభవంగా జరగనున్నాయి. ఆలయంలో ఐదు రోజులపాటు భారీగా నిర్వహించే ఉత్సవాలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో జరుగుతున్న ఏర్పాట్లను ఈవో రవిశంకర్ పర్యవేక్షించారు. ఈ నెల 16 సాయంత్రం నుంచి ప్రత్యేక ఏర్పాట్లు చేశామని ఈవో రవిశంకర్ తెలిపారు. 16న సాయంత్రం విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, వాస్తు పూజ, నవగ్రహ మండప ఆరాధన, అంకురార్పణ, భేరీపూజ, ధ్వజారోహణం, బలిహరణ, అగ్ని ప్రతిష్ఠాపన, హోమాలతో కల్యాణ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. సాయంత్రం 7 గంటలకు గూడెం ద్వారకా కూచిపూడి నృత్య కళానికేతన్ ఆధ్వర్యంలో నృత్యప్రదర్శన ఉంటుందన్నారు. ఈనెల 17న చైత్ర శుద్ధ నవమి పురస్కరించుకొని ఉదయం 6 గంటల నుంచి స్వామివారికి విశేషపూజలు, నిత్యహోమాలు, ఎదుర్కోలు ఉత్సవం, 12.35 గంటలకు సీతారాముల కల్యాణం, అఖండ అన్నసమారాధన కార్యక్రమం అనంతరం గ్రామంలో గ్రామోత్సవం నిర్వహిస్తామన్నారు. 18న సాయంత్రం 4 గంటలకు స్వామివారి దివ్యరథోత్సవం, బుట్టబొమ్మల ప్రదర్శన, చివటం వారి ఆధ్వర్యంలో సన్నాయి మేళం, రాత్రి మిలట్రీ మాధవరం వారిచే వెరైటీ చింతమణి, సత్యహరిశ్చంద్ర కాటిసీను కార్యక్రమాలు, 19న రాత్రి స్వామివారి స్వామివారి తెప్పోత్సవం, 20న ఉదయం 11 గంటలకు వసంతోత్సవం, చక్రస్నానం, ధ్వజారోహణం, దీక్షావిరమణ, రాత్రి 8 గంటలకు శ్రీపుష్పయాగోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో రవిశంకర్ తెలిపారు. భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నిర్భయంగా ఓటు వేయండి



అత్తిలిలో ఓటు హక్కు వినియోగంపై కళాజాత ద్వారా అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అత్తిలి: త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎంపీడీవో పీహెచ్ శ్రీనివాస్‌బాబు కోరారు. సోమవారం అత్తిలిలో స్వీప్ ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించేందుకు కళాజాత కార్యక్రమం నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని, ఓటు ఉన్న ప్రతీ ఒక్కరూ పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ శ్రీనివాస్, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



తణుకు: బస్టాండు ఆవరణలో మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్న ఫైర్ సిబ్బంది



తాడేపల్లిగూడెం(టీఓసీ) : రైల్వే స్టేషన్ వద్ద ప్రయాణికులకు కరపత్రాలు అందజేస్తున్న ఫైర్ సిబ్బంది

తణుకు: అగ్ని ప్రమాదాల నివారణపై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తణుకు స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఐ.అజయ్‌కుమార్ అన్నారు. తణుకు అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో శనివారం తణుకు ఆర్టీసీ బస్టాండు ప్రాంగణంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా అజయ్‌కుమార్ మాట్లాడుతూ అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు వేగంగా స్పందించడంతో పాటు మంటలను ఎలా అదుపు చేయాలనే విషయ పరిజ్ఞానం ఉండాలన్నారు. ముఖ్యంగా వంటగదుల్లో మహిళలు సైతం అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్ ఆపరేటర్ ఎస్.అచ్చిబాబు, లీడింగ్ ఫైర్‌మేన్లు జీడీ ఈవీ ప్రసాద్, అల్లు అప్పారావు, ఫైర్‌మేన్ బి.చిట్టిబాబు, ఐ.హేమంత్‌కుమార్, హెచ్‌జీకే శ్రీనివాస్, తణుకు ఆర్టీసీ డిపో సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలి

తాడేపల్లిగూడెం (టీఓసీ): అగ్ని ప్రమాదాలపై ప్రజలు తప్పక అవగాహన కలిగి ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక అగ్నిమాపక అధికారి గణేశ్న వెంకట రామారావు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలు సందర్భంగా సోమవారం పట్టణంలోని రైల్వే స్టేషన్, బస్‌స్టాండ్‌ల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. రామారావు మాట్లాడుతూ అగ్నిప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.